**ఆకాశ్-ఎన్‌జీ**

కొత్త తరం ఆకాశ్-ఎన్‌జీ క్షిపణిని జనవరి 12న విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని చాందీపూర్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ పరీక్షను రక్షణ శాఖ చేపట్టింది. ఎక్కువ వేగం కలిగిన మానవ రహిత గగన లక్ష్యంపై తక్కువ ఎత్తు నుంచి దీన్ని పరీక్షించారు. 80 కి.మీ. పరిధిలోని లక్ష్యాన్ని ఆకాశ్-ఎన్‌జీ ఛేదిస్తుంది.

# 2023లో ఏ ప్రభుత్వ సంస్థకు నవరత్న హోదాను ప్రకటించారు?

## ఎకానమీ

**1. మానవాభివృద్ధి సూచీ- 2021లో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. 191 దేశాల్లో భారత్ స్థానం- 132
బి. మొదటి స్థానం స్విట్జర్లాండ్, చివరి స్థానం సౌత్ సూడాన్
సి. ఈ సూచీని రూపొందించింది మహబూబ్ ఉల్ హక్
డి. యూఎన్‌డీపీ ఈ సూచీని ప్రతి సంవత్సరం ప్రకటిస్తుంది
1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
3) ఎ, డి 4) ఎ, బి, సి, డి

**2. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్- 2023 నివేదికలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. ఈ నివేదిక ప్రకారం 2022, నవంబర్ 15 నాటికి ప్రపంచ జనాభా 800 కోట్లు దాటిందని ప్రకటించింది
బి. ఈ నివేదిక ప్రకారం 2023, ఏప్రిల్ 24 నాటికి ప్రపంచ జనాభాలో భారత్ మొదటి స్థానంలో ఉందని ప్రకటించింది
సి. ఐక్యరాజ్యసమితి 1950 నుంచి ప్రపంచ దేశాల జనాభా గణాంకాలను సేకరిస్తుంది
డి. ఈ నివేదిక ప్రకారం 2050 నాటికి భారత జనాభా 166.8 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు
1) ఎ, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి 4) అన్నీ సరైనవే

**3. ఎన్‌సీఆర్‌బీ (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) రిపోర్ట్-2022 నివేదిక ప్రకారం రైతు ఆత్మహత్యల్లో మొదటి మూడు స్థానాల్లో ఉన్న రాష్ట్రాలను గుర్తించండి?**
1) మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
2) మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
3) మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
4) మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక

**4. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. 2024 ఏడాదిని 'అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది
బి. భారత తృణధాన్యాల పంటల పరిశోధన సంస్థ హైదరాబాద్‌లో ఉంది
సి. చిరుధాన్యాల ఉత్పత్తిలో భారత్ మొదటి స్థానంలో ఉంది. వాటి ఎగుమతుల్లో ద్వితీయ స్థానంలో ఉంది
1) అన్నీ సరైనవి 2) ఎ, సి
3) బి, సి 4) ఎ, బి

**5. దేశంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2023-24లో ఒక పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం పేరేమిటి?**
1) పీఎం శ్రీయోజన 2) పీఎం కేర్స్ నిధి
3) పీఎం ప్రణామ్ 4) కృషి ఉడాన్

**6. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల టాప్-5 దేశాలను అవరోహణా క్రమంలో అమర్చండి?**
ఎ. అమెరికా బి. జపాన్
సి. చైనా డి. భారత్ ఇ. జర్మనీ
1) ఎ, బి, సి, డి, ఇ 2) ఎ, సి, బి, డి, ఇ
3) ఎ, సి, డి, బి, ఇ 4) ఎ, సి, బి, ఇ, డి

**7. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. 16వ ఆర్థిక సంఘం చైర్మన్‌గా అరవింద్ పనగారియాను నియమించారు
బి. 16వ ఆర్థిక సంఘం 2025, ఏప్రిల్ 1 నుంచి 2030, మార్చి 31 వరకు అమల్లో ఉంటుంది
సి. అరవింద్ పనగారియాకు 2012లో కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో గౌరవించింది
డి. అరవింద్ పనగారియా నీతి ఆయోగ్‌కు తొలి చైర్మన్
1) ఎ, బి, డి 2) బి, డి
3) ఎ, సి 4) ఎ, బి, సి, డి

**8. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతుల్లో సరైనవి గుర్తించండి?**
ఎ. 2023లో క్లాడియా గోల్డిన్‌కు ఈ బహుమతి లభించింది
బి. ఈమె అర్థశాస్త్రంలో ఒంటరిగా నోబెల్ గెలుచుకున్న తొలి మహిళ
సి. ప్రపంచ పేదరికంపై అధ్యయనానికి ఈ బహుమతి దక్కింది
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, సి

**9. ఏ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ 2023లో 75 రూపాయల స్మారక నాణేన్ని విడుదల చేశారు?**
1) భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అయినందుకు
2) భారత పార్లమెంటు కొత్త భవనం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని
3) ఎస్‌బీఐ ఏర్పడి 75 ఏండ్లు అయినందుకు
4) భారత్ 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా

**10. పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించిన సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. ఈ పథకాన్ని ప్రధాని మోదీ 2023, ఆగస్టు 15న ప్రకటించారు
బి. 2023, సెప్టెంబర్ 17 నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చింది
సి. 18 రకాల సంప్రదాయ నైపుణ్యాలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తారు
డి. ఈ పథకానికి రూ.13,000 కోట్లు కేటాయించారు
1) ఎ, డి 2) సి, డి
3) ఎ, సి 4) ఎ, బి, సి, డి

**11. 2023లో ఏ ప్రభుత్వ సంస్థకు నవరత్న హోదాను ప్రకటించారు?**
1) రైల్ వికాస్ నిగమ్
2) సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్
3) హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్
4) కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్

**12. దేశంలో తొలిసారి ఏ రాష్ట్రం ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టింది?**
1) తెలంగాణ 2) బీహార్
3) తమిళనాడు 4) ఉత్తరప్రదేశ్

**13. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. రూ.2000 నోట్లను చెలామణి నుంచి పూర్తిగా ఉపసంహరిస్తున్నట్లు ఆర్‌బీఐ 2023, మే 19న ప్రకటించింది
బి. ఈ నోట్లను బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేసుకోవడానికి 2003, మే 23 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రజలకు సమయం ఇచ్చింది
సి. ఒక దఫా రూ.20,000 పరిమితి వరకు (అంటే రూ.2000 నోట్లు 10) డినామినేషన్లలోకి మార్చుకోవడానికి అవకాశం లభించింది
డి. 2023, మార్చి 31 నాటికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల విలువ రూ.3.62 లక్షల కోట్లు
1) ఎ, బి 2) ఎ, డి
3) ఎ, సి, డి 4) అన్నీ సరైనవే

**14. ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక ప్రకారం అత్యధిక డిజిటల్ చెల్లింపులు ఉన్న మొదటి నాలుగు రాష్ట్రాలను గుర్తించండి?**
1) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక
2) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక
3) మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ
4) మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

**15. నీతి ఆయోగ్ ప్రస్తుత సీఈవో ఎవరు?**
1) పరమేశ్వరన్ అయ్యర్
2) అమితాబ్ కాంత్
3) బీవీఆర్ సుబ్రమణ్యం
4) అరవింద్ పనగారియా




**16. 2023లో సిటీ బ్యాంకును ఏ బ్యాంకు కొనుగోలు చేసింది?**
1) ఐడీబీఐ 2) ఎస్‌బీఐ
3) యాక్సిస్ 4) ఐసీఐసీఐ

**17. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. ఐఎంఎఫ్ 2023-24లో భారత జీడీపీ వృద్ధి రేటు 6.3 శాతంగా అంచనా వేసింది
బి. ఆర్‌బీఐ 2023-24లో భారత జీడీపీ వృద్ధి రేటు 6.5 శాతంగా అంచనా వేసింది
సి. ప్రపంచబ్యాంక్ 2023-24లో భారత జీడీపీ వృద్ధి రేటు 6.3 శాతంగా అంచనా వేసింది
డి. ఏడీబీ 2023-24లో భారత జీడీపీ వృద్ధి రేటు 6.7 శాతంగా అంచనా వేసింది
1) అన్నీ సరైనవే 2) బి, సి, డి
3) ఎ, డి 4) ఏదీకాదు

**18. 2023లో ఆర్‌బీఐ ఎన్ని బ్యాంకుల లైసెన్స్‌ను క్యాన్సిల్ చేసింది?**
1) 15 2) 17 3) 16 4) 21

**19. కింది పథకాలు, వాటిని ప్రారంభించిన/ అమలు చేసిన సంవత్సరాల ఆధారంగా కాలక్రమానుసారం అమర్చండి?**
ఎ. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్)
బి. ప్రధాన మంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి
సి. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన- నేషనల్ రూరల్ లైవ్లీహుడ్స్ మిషన్
డి. ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన
1) డి, సి, బి, ఎ 2) ఎ, డి, సి, బి
3) ఎ, సి, డి, బి 4) సి, డి, ఎ, బి

**20. ఆరోగ్యం కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం సంయుక్తంగా కింది వాటిలో ఒక భాగంగా 'ఆరోగ్య వెల్‌నెస్ అంబాసిడర్స్' కార్యక్రమాన్ని ప్రారంభించింది?**
1) పోషణ్ అభియాన్
2) స్వచ్ఛ సర్వేక్షణ్ మిషన్
3) ఆయుష్మాన్ భారత్
4) స్వాస్థ్య భారత్ పరియోజన

**21. లింగ సమానత్వ సూచీ-2023లో సరైన అంశాన్ని గుర్తించండి?**
ఎ. ప్రపంచ ఆర్థిక వేదిక వెలువరించిన 146 దేశాల లింగ సమానత్వ సూచీలో 0.643 స్కోర్‌తో భారత్ 127వ స్థానంలో నిలిచింది
బి. ఈ సూచీలో మొదటి రెండు దేశాలు- ఐస్‌లాండ్, నార్వే
సి. ఈ సూచీలో చివరి రెండు దేశాలు- అఫ్గానిస్థాన్, చాద్
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**22. జంతు సంవర్ధక గణాంకాలు-2023లో సరైనవి?**
ఎ. పాల ఉత్పత్తిలో అత్యధిక వాటా గల మొదటి మూడు రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్
బి. గుడ్ల ఉత్పత్తిలో అత్యధిక వాటాగల మొదటి మూడు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ
సి. మాంసం ఉత్పత్తిలో అత్యధిక వాటా గల మొదటి మూడు రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, సి

**23. 2021-22 లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం అత్యధిక లింగ నిష్పత్తి గల మొదటి మూడు రాష్ట్రాలు?**
1) కేరళ, హిమాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్
2) కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
3) కేరళ, ఆంధ్రప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్
4) కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్

**24. 2023లో ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏ నగరంలో ఏర్పాటు చేశారు?**
1) అమరావతి 2) విశాఖపట్నం
3) విజయవాడ 4) గుంటూరు

**25. మంత్రిత్వ శాఖలను వాటి పథకాలను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ | 1. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన |
| బి. భారత ప్రభుత్వ ట్రైబల్ అఫైర్స్ | 2. ఆత్మనిర్భర్ భారత్ |
| సి. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ | 3. ఖాదీ గ్రామోద్యోగ్ వికాస్ యోజన |
| డి. ఆర్థిక మంత్రిత్వ శాఖ | 4. పోషణ్ అభియాన్ |
| ఇ. స్త్రీ, శిశు వికాస్ మంత్రిత్వ శాఖ | 5. ప్రధానమంత్రి జన్‌ధన్ |

1) ఎ-3, బి-5, సి-2, డి-1, ఇ-4 2) ఎ-3, బి-2, సి-5, డి-1, ఇ-4
3) ఎ-3, బి-2, సి-1, డి-5, ఇ-4 4) ఎ-3, బి-4, సి-1, డి-5, ఇ-2

**26. భారత ప్రభుత్వ పీఎం శ్రీ (పీఎ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పాఠశాలల పథకం అంటే ఏమిటి?**
ఎ. ఇది కేంద్ర ప్రాయోజిత యోజన
బి. ఈ యోజనను కేంద్ర మంత్రి మండలి 2002, సెప్టెంబర్‌లో ఆమోదించింది
సి. ఈ పథకం మొత్తం ప్రాజెక్ట్ వ్యయం సుమారు రూ.36,000 కోట్లు
డి. జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపీ)- 2020లోని అన్ని విభాగాలకు అనుగుణంగా ఈ పథకం అమలవుతుంది
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, డి
3) బి, డి 4) ఎ, సి

**27. భారత ప్రభుత్వం ప్రారంభించిన శ్రేష్ట (SHRESHTA) పథకానికి సంబంధించి కింది వాటిలో సరైనది?**
ఎ. ఇది లక్ష్య ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు రెసిడెన్షియల్ విద్య కోసం ఏర్పరిచిన ఒక పథకం
బి. ఈ పథకాన్ని 2022, జూన్‌లో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించింది
సి. షెడ్యూల్డ్ కులాల సంఘంలోని అట్టడుగు ఆదాయ వర్గానికి చెందిన విద్యార్థులు, శ్రేష్ట జాతీయ ప్రవేశ పరీక్ష (NETS) ద్వారా ఈ పథక ప్రయోజనాలను పొందవచ్చు
1) ఎ, సి 2) బి, సి
3) సి 4) ఎ, బి, సి

**28. MGNREGAకి సంబంధించి కింది వాటిలో సరైనవి?**
ఎ. MGNREGAలో వేతనాలు పొందేవారు ప్రాథమిక వాటాదారులు
బి. MGNREGA కింద చేపట్టాల్సిన పనులను ఫీల్డ్ ఆఫీసర్ సిఫారసు చేస్తారు
సి. గ్రామసభ పథకం అమలుపై సామాజిక తనిఖీని నిర్వహిస్తుంది
1) ఎ, బి, సి 2) సి
3) ఎ, బి 4) ఎ, సి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-4, | 3-1, | 4-3, |
| 5-3, | 6-4, | 7-3, | 8-3, |
| 9-2, | 10-4, | 11-1, | 12-3, |
| 13-4, | 14-1, | 15-3, | 16-3, |
| 17-1, | 18-2, | 19-4, | 20-1, |
| 21-4, | 22-1, | 23-3, | 24-2, |
| 25-3, | 26-2, | 27-1, | 28-4. |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

